హైదరాబాద్ వార్త

అంతా దసరా తర్వాతే ...!

-మూసీ నిర్వాసితుల తరలింపునకు బ్రేక్
-ఇప్పటికే 300కుటుంబాలు డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు తరలింపు
-మిగిలిన వారినిసైతం ఒప్పించే పనిలో అధికారులు
-నిర్వాసిత కుటుంబాలకు అన్నిరకాల సాయం చేసేలా చర్యలు

హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త: మూసీ ప్రక్షాలనపై వెనక్కి తగ్గేది లేదన్న సర్కార్ నిర్వాసితుల తరలింపు పనులకు తాత్కాలికంగా విరామమిచ్చింది. పునావాసం కింద బాధితులకు సమీపంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించి సుమారు 300 కుటుంబాలను అక్కడికి తరలించింది. ఇప్పటివరకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారినే తరలించిన సర్కార్ దసరా తర్వాత ప్రక్షాలనను మరింత వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. కొన్నిచోట్ల ఖాళీచేసి వెళ్ళిపోయిన వారి ఇళ్లకు అధికారులు తాళాలు వేయగా మరికొన్ని చోట్ల కూలీల సాయంతో నేలమట్టం చేశారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఛాదర్‌ఘాట్ వద్ద ఉన్న శంకర్‌నగర్, రసూల్‌పురా, వినాయక వీధిలోని ఇళ్లు కూల్చేశారు. మలక్‌పేట్ ఎమ్మెల్యే బలాల చొరవతో అక్కడి బాధిత కుటుంబాలు చాలా వరకు ఇళ్లు ఖాళీచేయగా చంచల్‌గూడ సమీపంలోని పిల్లిగుడిల సముదాయంలో వారికి పక్కా ఇళ్లు కేటాయించారు. స్వచ్ఛందంగా ముందుకొస్తే రవాణా ఖర్చులు, ఇతర సౌకర్యాల కోసం తక్షణ సాయం కింద రూ.25వేలు అందిస్తున్నారు. బాధిత కుటుంబాలకు జీవనోపాధి సహా చిన్నారులకు సమీపంలోనే పాఠశాల, కళాశాల ల్లో ప్రవేశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది.

దసరా వరకు అవకాశం..

రాజకీయంగా దుమారం పెరగడంతో మూసీనదిపరివాహక ప్రాంతాల్లో గందరగోళం నెలకొంది. రివర్‌బెడ్‌లో మార్కింగ్‌చేసిన ఇళ్లలోని కుటంబాలు ఖాళీ చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. రాజకీయంగా ఇది మరింత చర్చనీయాంశంగా మారడంతో ప్రస్తుతం తరలింపు ప్రక్రియను రెవెన్యూ అధికారులు తాత్కాలికంగా పక్కనపెట్టారు. బాధిత కుటుంబాల్లో ఎవరైనా నిరుపేదలు స్వచ్ఛందంగా ముందుకొసేనత వారికి అనుకూలంగా ఉండే ప్రదేశాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వేచిచూసే ధోరణిలో ఉన్న వాళ్లతో రెవెన్యూ సిబ్బంది మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. అందులో కొందరు సమయం కోరగా దసరా వరకు అవకాశం ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. దసరా తర్వాత మూడుజిల్లాల పరిధిలోని రివర్‌బెడ్‌లోని కుటుంబాలను ఖచ్చితంగా ఖాళీ చేసి ఆనివాసాలు కూల్చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

అన్నిరకాల సాయం చేశాకే..

తొలిదశలో రివర్‌బెడ్‌లోని 2వేలకుపైగా నిర్వాసితులను గుర్తించగా ఇప్పటివరకు 300కుటుంబాలు మాత్రమే ఖాళీ చేశాయి. మోహదీపట్నం, లంగర్ హౌజ్, బహదూర్‌పురాలో స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో రెవెన్యూ అధికారులు అక్కడి ఇళ్లకు మార్కు చేయకుండా వదిలేశారు. స్థానిక ఎమ్మెల్యేతో సంప్రదింపుల చేసి బాధిత కుటుంబాలకు నచ్చజెప్పే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. వారిని ఒప్పించి పునరావాసం కింద అన్ని రకాల సాయం చేశాకే ఆకుటుంబాలను ఖాళీ చేయించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిదశలో అనుకున్న ప్రణాళిక పక్కాగా అమలు చేసి రివర్‌బెడ్‌లోని భూములను స్వాధీనం చేసుకుని ప్రక్షాళనను మరింత ముందుకు తీసుకెళ్ళాలని భావిస్తుంది.

కాంగ్రెస్ వర్సెస్ ఎంఐఎం

- సిసి రోడ్డు విషయంలో ఘర్షణ - హుమాయూన్ నగర్ పిఎస్ పరిధిలో హైటెన్షన్
- ఇరువర్గాల బాహాబాహి - పిడుగుద్దులు, రాళ్ళురువ్వుకున్న వైనం - నానాతంటాలు పడ్డ పోలీసులు

కాంగ్రెస్, ఎంఐఎం నేతల బాహాబాహి, ఘర్షణలో ఎమ్మెల్యే మాజిద్ హుసేన్, ఫిరోజ్‌ఖాన్,

మెహిదీపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ, మజ్లిస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాల నేతలు ఒకరినొకరు దూషించుకుంటూ పిడుగుద్దులు గుద్దుకున్నారు. ఒకరిపై ఒకరు రాళ్ళురువ్వుకోవడం, పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో బ్యాంక్ కాలనీలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెలితే హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో గత కొద్ది రోజులుగా సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఫిరోజ్‌ఖాన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో పనులు జరుగుతున్న ప్రదేశానికి ఫిరోజ్‌ఖాన్ తన అనుచరవర్గంతో చేరుకొని పనులను పరిశీలిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక మజ్లిస్ పార్టీ నాయకులు ఫిరోజ్‌ఖాన్‌ను అడ్డుకోవడంతో పాటు ఎంఐఎం జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం ఫెరోజ్‌ఖాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఆసీఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల నేతలను సముదాయించి ఫిరోజ్‌ఖాన్‌తో పాటు కాంగ్రెస్ నేతలను అక్కడి నుంచి పక్కకు పంపించారు. కాగా స్థానిక మజ్లిస్ పార్టీ నేతలు ఫిరోజ్‌ఖాన్ వచ్చిన విషయం నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుసేన్‌కు సమాచారం అందించడంతో హుటాహుటిన మాజిద్ హుసేన్ అక్కడికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడికి దిగారు. పోలీసులు ఎంతచెప్పినా వినకుండా పిడుగుద్దులు గుద్దడంతో పాటు రాళ్ళురువ్వారు. దీంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్లురువ్వడంతో కాలనీ అంతా హైటెన్షన్ నెలకొంది. ఇన్‌స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు, ఆసీఫ్‌నగర్ ఏసీపీ ఇరువర్గాల నేతలను సముదాయించి అక్కడినుంచి పంపించారు. సంఘటనపై ఇరువర్గాల నేతలు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయకపోవడం గమనార్హం.

నానాతంటాలు పడ్డ పోలీసులు.

కాంగ్రెస్, మజ్లిస్ పార్టీ నేతలు గొడవకు దిగడంతో పోలీసులు వారిని సముదాయించేందుకు నానాతంటాలు పడాల్సి వచ్చింది. ఫిరోజ్‌ఖాన్, ఎమ్మెల్యే మాజిద్ హుసేన్‌లు బాహాబాహిగా తమ వర్గంతో దాడులకు దిగడంతో ఒక వర్గం నేతలను సముదాయిస్తే మరొక వర్గం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీపీ కిషన్ కుమార్ ఫిరోజ్‌ఖాన్‌కు నచ్చజెప్పి అక్కడినుంచి పంపించడంతో ఎంఐఎం నేతలు శాంతించారు. ఎమ్మెల్యే మాజిద్ హుసేన్ తన వర్గంతో ఆసీఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ ముందుకు వచ్చి పెద్ద నినాదలు చేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ ఆసీఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని గొడవకు గల కారణాలపై ఆరాతీశారు.

ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలి

-జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి

ప్రజావాణిలో ఆర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్ అమ్రపాలి

హైదరాదాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నగరం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలనుంచి కమిషనర్ విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా ఆర్జీలను తీసుకుని సంబంధిత అధికారులు అందజేశారు. ఈసందర్భంగా అమ్రపాలి మాట్లాడుతూ ప్రజావాణిలో 90 విజ్ఞప్తులు వచ్చాయని జిహెచ్ఎంసి పరిధిలోని ఆరుజోన్లలో 49 ఆర్జీలు వచ్చాయని తెలిపారు. టౌన్‌ప్లానింగ్ 22, హౌసింగ్ 59,టాన్స్ విభాగం 5,ఐటీ సెక్షన్ ,హెల్త్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్, మూసాపేట్ డిప్యూటీ కమిషనర్లకు సంబంధించి ఒకొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయని తెలిపారు.

మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు చట్టబద్ధమైన పని పద్ధతులను కల్పించాలి

-కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా

కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌కు వినతిపత్రాన్ని సమర్పించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 7 ప్రభాతవార్త: మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు చట్టబద్ధమైన పని పద్ధతులను కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజేంటేటివ్స్ అసొసియేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎంఆర్ఏఐ) పిలుపు మేరకు తెలంగాణ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది. గత నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. చట్టవ్యతిరేక చర్యలను సహించేది లేదని, అటువంటి యాజమాన్యాలను శిక్షించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియు జాతీయ కార్యదర్శి కరిమలన్, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, ఎఫ్ఎంఆర్ఏఐ సంయుక్త ప్రధాన కార్యదర్శి కె.సునీల్‌కుమార్, టిఎంఎస్ఆర్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.భానుకిరణ్, సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు ఐ.రాజ్‌భట్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో వందలాది మంది మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్మిక శాఖ అదనపు కమిషన్ డాక్టర్ ఇ.గంగాధర్ ద్వారా కేంద్ర కార్మిక శాఖ మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు. 10న రాష్ట్ర గవర్నర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పిస్తామన్నారు. మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్‌లకు చట్టబద్ధమైన పనిపద్ధతులను కల్పించాలని, చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలను శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వం నూతంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన సిసిరోడ్డు తొలగింపు

జేసిబితో సిసిరోడ్డును తొలగిస్తున్న దృశ్యం

దుండిగల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ఓ రియల్ సంస్థ తమ ప్రయోజనాల కోసం ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న సిసిరోడ్డును సోమవారం అధికారులు తొలగించారు. వివరాల్లోకి వెళితే గండిమైసమ్మ దుండిగల్ మండలం, దోమ్మరపోచంపల్లి, భౌరంపేట సరిహద్దులలోని సర్వేనంబర్లలో స్థలాలను కొనుగోలు చేసిన త్రిపుర ల్యాండ్‌మార్క్ రియల్‌సంస్థ హెచ్ఎండిఏ అనుమతులతో ఇండిపెండెంట్ ఇళ్ళ నిర్మాణం చేపట్టింది. అయితే సదరు సంస్థకు అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో దొమ్మరపోచంపల్లి సర్వేనంబర్ 200/లోని ప్రభుత్వ స్థలం, శ్మశానవాటిక, పడగసముద్రం చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమిస్తూ 40ఫీట్ల వెడల్పుతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకొని అధికారులు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన మున్సిపల్, రెవిన్యూ అధికారులు అక్రమంగా రోడ్డు నిర్మిస్తున్నట్లు గుర్తించి జెసిబి సహాయంతో తొలగించారు. ఇటువంటి దుశ్యర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు

-ఎసిపి హరిప్రసాద్

పంజగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి భక్తులు రోజు రోజుకు పోటెత్తుతున్నారు. దీంతో ట్రాఫికన సమస్య ఏర్పడి భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.దీనిని గమనించిన పశ్చిమ మండలం ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ నేతృత్వంలోని ట్రాఫిక్ సిబ్బంది సోమవారం ఆయా ప్రాంతాలను పరిశీలించి ఎక్కడెక్కడ సమస్యలు ఎదురవుతున్నాయో స్వయంగా పరిశీలించారు. ముందుగా దేవాలయంలో పార్కింగ్ విషయంలో ఆరాతీయడమే కాకుండా పార్కింగ్ ఫీజు విషయంలో భక్తుల నుండి వస్తున్న ఆరోపణల విషయమై ఆరా తీశారు.రానున్న రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండడంతో ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయమై ఏసీపీ హరిప్రసాద్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ముందుగా భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేవిధంగా చేయాలంటే వారివారి వాహనాలు క్రమపద్ధతిలో రాకపోకలు సాగించడంతో పాటు పార్కింగ్‌కు కూడా తగిన ప్లేస్ చూపించాలని, దీనికి అనుగుణంగా కూడా పరిశీలన చేపట్టారు. రానున్న ఐదు రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లో భక్తులు ట్రాఫిక్ చిక్కుల్లో పడకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కొన్నిచోట్ల బారికేడ్‌లను తొలగించి మరీ భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని స్థానిక ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు.

లారీ ఢీ...బైక్‌పై వెళ్తున్న ఇద్దరు మృతి

సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: వెనుక నుండి లారీ ఢీకొట్టడం తో మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తితో పాటు లిఫ్ట్ అడిగి వెనుక కూర్చొని వెళ్తున్న మరో వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. ఈ విషాదకర సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మీర్‌పేట్ టికెఆర్ కాలేజీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న నందనవనం నివాసి అన్నోజు శ్రవణ్‌కుమార్ చారి (40) విధులు ముగించుకొని సోమవారం ఉదయం ఇంటికి వెళ్ళడానికి మెయిన్ రోడ్డుకు వచ్చి అదే సమయంలో అక్కడి నుండి బైక్‌పై (టిఎస్ 13 ఇపి 2564) వెళ్తున్న ఉప్పల్ ఫీర్జాదీగూడలోని టిజి ఆర్‌టిసి జోనల్ వర్క్ షాపు లో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీ ర్‌గా పని చేస్తున్న వైజాగ్‌కు చెందిన మదీనా బాష ((42)ను లిఫ్ట్ అడిగాడు. అనంతరం ఇద్దరూ నందనవనం వైపు వెళ్తుండగా అదే సమయంలో వెనుక నుండి వేగంగా వచ్చిన లారీ (నెంబర్ ఎపి 20 టిపి 1299) ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెం దారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చు రీకి తరలించి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

టిఫిన్ సెంటర్ యజమానికి జైలు శిక్ష

పంజగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: రాత్రి సమయాలలో ని బంధనలకు విరుద్దంగా టిఫిన్ సెంటర్ నడుపుతున్న వ్యక్తిని పంజగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. వివరాల ప్రకారం పంజగుట్ట చౌరస్తాలోనిక్లాసిక్ టిఫిన్ సెంటర్ యజమాని అనుమతించిన సమయంఅయిపోయిన తర్వాత కూడా టిఫిన్ సెంటర్ నడుపుచున్నాడు. ఈ విషయమై పోలీసులు ముందుగా హెచ్చరించినా అదేవిధంగా రాత్రి సమయాలలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించసాగాడు. దీంతో టిఫిన్ సెంటర్ యజమాని అబ్దుల్ మోసబ్ బాబా ను పంజగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. న్యాయస్థానం అతనికి రెండు రోజుల జైలు శిక్ష విధించింది.

స్త్రీసాధికారతకు ప్రతీక బతుకమ్మ పండుగ

-కనువిందు బతుకమ్మ సంబురాల్లో యువ కళోత్సవం

జ్యోతిప్రకాసనంచేసి యువకళోత్సవాన్ని ప్రారంభించిన వాణీప్రసాద్, ప్రసన్నగొగోయ్, మామిడిహరికృష్ణ, అలేఖ్యపుంజాల తదితర అతిథులు

రవీంద్రభారతి, అక్టోబరు 7 ప్రభాతవార్త : బతుకమ్మ పండుగంటే కేవలం పూలు పేర్చడం, ఆట పాటలతో మహిళలు 9రోజులపాటు చేసుకునే వేడుక మాత్రమే కాదు, ఇందులో వేదాంత భావనా ఇమిడి ఉందన్న తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల ముఖ్యకార్యదర్శి ఎ.వాణీప్రసాద్ ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, స్త్రీ సాధికారతకు ప్రతీకగా అంతర్భాగమైందని అన్నారు. రవీంద్రభారతి ప్రాంగణం బతుకమ్మ వేడుకలకు బహిరంగ కళావేదికగా రూపొందినగరవ్యాప్తంగా మహిళలు, బాలికలు, యువతులు ఎంతో ఆనందోత్సాహాలతో ప్రభుత్వ ఏర్పాట్ల మధ్య జరుపుకోవడం ప్రత్యేకతను సంతరించుకొందని, తీర్చిదిద్దిన రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణను ఎంతగానో అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా 9రోజుల పాటు నేత్రపర్వంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలు-2024లో భాగంగా సోమవారం నుండి బుధవారం వరకు సంగీత, నృత్య, నాటక ప్రదర్శనలతో 3రోజులపాటు అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుంజాల నేతృత్వంలో, డా. మామిడి హరికృష్ణ పర్యవేక్షణలో జరుగుతున్న యువ కళోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర యువజన, పర్యాటక, సాంస్కృతికశాఖల ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎ.వాణీప్రసాద్, డా. ప్రసన్న గొగోయ్, డైరెక్టర్ నార్త్ ఈస్ట్ జోన్ కల్చరల్ సెంటర్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ తదితరులతో కలిపి జ్యోతిప్రకాసనంచేసి యువ కళోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. పువ్వులు ఎన్నో సందర్భాల్లో మరెన్నో విధాలుగా ఉపయోగపడుతూ, ప్రతీకార్యంలో తమ ఉనికి, ప్రత్యేకతను చాటుకొంటూనే ఉంటాయని డా. ప్రసన్న గొగోయ్ అన్నారు. ఇలాంటి పూలు తెలంగాణ ఆధ్యాత్మిక, సంస్కృతికలో ప్రత్యేకతను సంతరించుకోవడం, సమైక్యతకు ప్రతిరూపంగా నిలువడం విశేషమన్నారు. ఈనాటి సంగీత యువకళోత్సవంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత రాఘవచారి, శేషాచారి (హైదరాబాద్ బ్రదర్స్); హరిప్రియ, లలిత (హైదరాబాద్ సిస్టర్స్); శేషులత; డా. రమాప్రభ శిష్యబృందాలచే కర్ణాటక సంగీతం; శ్వేత, వి.దయాసాగర్, హేమంగి భగత్‌నేనెలచే హిందుస్థానీ సంగీతం; బాలగంధర్వ కోమాండూరి రామాచారి, శిష్యబృందంచే భక్తిసంగీతం ప్రదర్శనలు ఆహుతులకు వీనులవిందు గావించి మంత్రముగ్ధులను చేసి సంగీతలోకంలో విహరింపజేశాయి.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

-సిఐటియూ జాతీయ కార్యదర్శి ఆర్.కరుమలయన్

ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న సీఐటియూ జాతీయ కార్యదర్శి ఆర్.కరుమలయన్

ధర్నాచౌక్, అక్టోబర్ 7, ప్రభాతవార్త: ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి ఆర్.కరుమలయన్ డిమాండ్ చేశారు. సోమవారం ధర్నాచౌక్‌లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, ఆలిందదియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ, తెలంగాణ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై కరుమలయన్ మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా సమస్యల పరిష్కారానికై ఉద్యమించి, పోరాటాలు చేసి, డిమాండ్ల సాధనతోపాటు వారి న్యాయమైన హక్కులు సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ పీఎఫ్ ట్రస్టులకు సకాలంలో యాజమాన్యాలు చెల్లించకుంటే ఫైన్ ఒక శాతానికి తగ్గించిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, పీఎఫ్ ట్రస్టులకు బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను వెంటనే నియమించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హయ్యర్ పెన్షన్‌కు గతంలో డబ్బులు చెల్లించి, తిరస్కరించబడిన ఏపీకి చెందిన 8,934, మంది తెలంగాణాకు చెందిన 7,373 మంది ఆర్టీసీ కార్మికులకు వడ్డీతో సహా చెల్లించటంతో పాటు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ రాష్ట్ర కార్యదర్శి పి.భూపాల్, ఎస్‌డబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రావు, నాయకులు అయ్యప్పరెడ్డి, రవీందర్‌రెడ్డితో పాటు ఇరు తెలుగు రాష్ట్రాల ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య..

వంజగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రహ్మత్‌నగర్ నివాసి నరేష్ సుతారి పని చేస్తుంటాడు. గత మూడేళ్ళ క్రితం లత అనే యువతితో వివాహం జరిగింది.వారికి ఏడాదిన్నర కుమారుడు ఉన్నాడు. నరేష్ తరచుగా మద్యం సేవించి ఇంటిలో గొడవ పడుతుండడంతో ఉప్పుగూడలో ఉంటున్న వారి పుట్టింటికి భార్య వెళ్ళి పోయింది. నరష్ బావమరిది విషయం తెలుసుకుందామని ఇంటికివచ్చి తలుపు తట్టాడు. ఎంతకీ తలుపులు తీయకపోవడంతో కిటికీలోంచి చూడగా చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించాడు. వెంటనే బావమరిది వీరేష్ స్థానికుల సహకారంతో తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్ళి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నట్లు గమనించారు. వెంటనే ఈ విషయమై వీరేష్ మధురానగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మధురానగర్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కన్నుల పండువగా శ్రీనివాసకళ్యాణం

-అమ్మ వారికి పుస్తెలు సమర్పించిన అర్చనా మధు దంపతులు

బేగంపేట అక్టోబరు 7,ప్రభాతవార్త

దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బేగంపేట ప్రకాశం నగర్ శ్రీ భూలక్ష్మీ అమ్మ వారి దేవాలయంలో ఆలయ నిర్మాణ దాత విశాల్ సుధామ్ ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది.స్వర్ణగిరి దేవస్థాన అర్చకులు శ్రవణ్ శ్రీనివాస కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ భూలక్ష్మీ అమ్మ వారి కి అర్చనా మధు దంపతులు 3తులాల పుస్తెలు చేయించి అందజేసారు.ఓమ్నీ ఎక్స్ ప్రెస్ కంపెనీ రవికృష్ణ దంపతులు మూడు వేల మంది భక్తులకు అమ్మ వారి ఆలయంలో అన్నదాన సంతర్పణ చేసారు.ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విశాల్ సుధామ్ కోట నీలిమతో అమ్మ వారికి పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా కోట నీలిమను శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి మహిళలు తరలి వచ్చి శ్రీనివాస కళ్యాణం,పూజలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత విశాల్ సుధామ్ తో పాటు వెంకటేశ్వర్లు,గోవిందరావు,బాల,కృష్ణ భక్తులు పాల్గొన్నారు.

లలితాదేవి అలంకారంలో అమ్మ వారు

,శ్యాంలాల్ బిల్డింగ్ శ్రీభక్త హనుమాన్ దేవస్థానంలో శ్రీలలితాదేవి అలంకారంలో అమ్మ వారు.

బేగంపేట అక్టోబరు 7,ప్రభాతవార్త

దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ శ్రీభక్త హనుమాన్ దేవస్థానంలో శ్రీలలితాదేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మ వారిని చూసి పూజలు నిర్వహించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఫౌండర్ ఛైర్మన్ పి.ఎన్.నటరాజ్, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.భక్తులకు ప్రసాదాల వితరణ గావించారు.

పేదలకు వరం సిఎం సహాయ నిధి : ప్రకాశ్‌గౌడ్

మణికొండ మున్సిపాలిటికి చెందిన లబ్ధిదారులకు సీఏం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

నార్సింగి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : నిరుపేదలు కార్పోరేట్ వైద్యం పొందేందుకు సీఏం సహాయ నిధి వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లబ్దిదారులు సత్యనారాయణకు రూ.42.వేలు, లలితకు రూ.60.వేల సీఏం సహాయ నిధి చెక్కును ప్రకాశ్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పెద్ద రోగాలు వస్తే నిరుపేదలు ప్రాణాలపై ఆశలు వదిలేసుకునే వారని, ఇప్పుడు సీఏం సహాయ నిధి కారణంగా పెద్ద జబ్బులను పెద్ద ఆసుపత్రులకు వెళ్లి నయం చేసుకుంటున్నారని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యంను అందించేందుకు తెలంగాణ సర్కారు సీఏం సహాయ నిధిని మరింత పెంచడం శుభపరిణామమన్నారు. పేదల పక్షపాతి అయిన సీఏం రేవంత్‌రెడ్డి నిరంతరం నిరుపేదల కష్టాలు దూరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పతకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జైహింద్ రావ్, నాయకులు ఏర్పుల కుమార్, శ్రవణ్, ఆరిఫ్ పాల్గొన్నారు.

కెకె.సి.సికింద్రాబాద్ జిల్లా చైర్మన్‌గా గంట రాజు సాగర్

కాంగ్రెస్ నేత గంట రాజు సాగర్‌కు నియామకప త్రం అందజేసుస్తున్న అసాంఘటిత కారి ్మక సంఘం

అడ్డగుట్ట,అక్టోబర్ 7 ప్రభాతవార్త: అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన డివిజన్ మాజీ అధ్యక్షుడు గంట రాజు సాగర్‌కు అసంఘటిత కార్మిక విభాగం సికింద్రాబాద్ జిల్లా చైర్మన్‌గా నియమించినట్లు రాష్ట్ర చైర్మన్ కౌశిల్ చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్, ప్రతాప్ రెడ్డి, భూపతి హరి, కృష్ణారావ్, నవీన్,సాయిచందర్, ప్రభుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదు

అత్తాపూర్ సెప్టెంబరు7,ప్రభాతవార్త : అత్తాపూర్ డివిజన్ బిజెపి ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి సుల్గ్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ సభ్యత్వం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజయ్ ఘనత హాజరై సభ్యత్వాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ సభ్యత్వం చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో 11 కోట్ల సభ్యత్వంతో దేశంలో ప్రథమ స్థానంలో ఉన్న బిజెపి ఇప్పుడు దానికి మించి 20 ప్రజలు మాకు సభ్యత్వం కావాలని చెప్ప ముందుకు వస్తున్నారు.కార్యకర్తలు బూత్‌కు రెండు వందలు సభ్యత్వం చేయాలని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కొమురయ్య ఆడిక రాజు,సత్యనారాయణ ముదిరాజ్,వాసు కాడం సుధాకర్,రాచూరి రాజశేఖర్,విజయ్ కుమార్,మల్లేష్ చారి,విజయ్ ,స్వామి,శశికాంత్,స్వామి,శశికాంత్ శర్మ శ్రీరాములు,సతీష్ కుమార్,శ్రీనివాస్,లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

చార్మినార్,అక్టోబరు 7 ప్రభాతవార్త :

పాతబస్తీలో అత్యంత వైభవంగా శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలుజరుగుతున్నాయి.అలియాబాద్,ఛత్రినాక,గౌలిపుర,ఘాన్సీ బజార్ ,పురానాపూల్,దూద్‌బౌలి,మీరాలంమండి ప్రాంతాలలో శ్రీ దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి ఛండీ హోమాలు,యజ్ఞాలు నిర్వహిస్తున్నారు.ప్రతీ రోజు వందలాది మంది భక్తులు అమ్మ వార్లకు పూజలు నిర్వహిస్తున్నారు.నందిముస్లాయిగూడలో శ్రీదర్గామాతకు బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ప్రత్యేక పూజలు జరిపారు.కాగా శ్రీ దేవి శర్నన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని చార్మినార్ ఏసిపి పి.చంద్రశేఖర్,మీర్‌చౌక్ ఏసిపి వెంకటేశ్వరరావు తెలిపారు.కాగా బెంగాలీలు అధికంగా ఉన్న ఘాన్సీ బజార్ డివిజన్‌లో ఈ నెల 8వ తేదీ నుంచి వైభవంగా దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఐదు రోజుల పాటు బెంగాలీలు దసర మహోత్సవాలు నిర్వహిస్తారు.

పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

దసరా ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలి

అత్తాపూర్ సెప్టెంబరు7,ప్రభాతవార్త : దసరా ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిసిపి శ్రీనివాస్, అత్తాపూర్ సిఐ వెంకటరామిరెడ్డిని చేతన్ సింగ్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... అత్తాపూర్ పరిధిలోని నవ నెంబర్ ప్రాంతంలో ఘనంగా దసరా వేడుకలను నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు తరలివస్తారని కావున ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేయాలని డిసిపి,సిఐను కోరామని తెలిపారు.దసరా ఊరేగింపులో దాదాపు 2000మంది పాల్గొంటారని గౌలిగూడ గురుద్వార్ నుండి అంబర్‌పేట్ గురుదద్వార్ ,అమీర్‌పేట్ గురుద్వార్ నుండా హైదరాబాద్ నలుమూలలో ఉన్న గురుద్వారాల నుండి భారీ ఈ ర్యాలిలో పాల్గొనబోతున్నారని భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని చేతన్ సింగ్ తెలిపారు.హర్భజన్ సింగ్,జైలెందర్ సింగ్ ,హర్జిట్ సింగ్,జీతేందర్ సింగ్,బలహుత్ సింగ్ పాల్గొన్నారు.

యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

ఆమనగల్లు, అక్టోబర్07, ప్రభాతవార్త: క్రమశిక్షణ, ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, క్రీడలతో విశ్వవ్యాప్తంగా కీర ్తిప్రతిష్టతలు పెంపొందించుకోవచ్చని ఆమనగల్లు ఎస్సై బి. వెంకటేశ్, ఎక్సజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్‌చౌహాన్ అన్నారు. చదువుతోపాటు యువత క్రీడరంగంపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ప్రతిభపాటవాల ప్రదర్శనతో ఉపాధి మార్గాలు సైతం పొందవచ్చని వారు అన్నారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద క్రీడా మైదానంలో సోమ వారం ఆమనగల్లు ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలు ప్రారంభ మయ్యాయి. ఎస్సై బి. వెంకటేశ్, బద్యనాథ్ చౌహాన్, ప్రముఖ సామా జిక కార్యకర్త పాపిశెట్టి రాము ముఖ్య అతిథులుగా విచ్చేసి పోటీలను ప్రారం భించారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతి థులు మాట్లాడుతూ ఇండోర్, అవుట్ డోర్ క్రీడారంగంలో భారత ఖ్యాతి విశ్వ వ్యాప్తం అయిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎందరో క్రీడాకారులు తమ ప్రదర్శనలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని, వారిని ఆదర్శంగా తీసుకుని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు కూడా తమ ప్రతిభ పాటవాలను చాటాలన్నారు. క్రీడలను స్నేహపూర్వక వాతావరణంతోనే ఆస్వాదించాలని అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వహకులు టిల్లుయాదవ్, కొమ్ము ప్రసాద్, సూర్య, సైదులు, గణేశ్, నరేశ్, అశోక్, గోపి, ఒగ్గు మహేశ్, కృష్ణానాయక్, దేవేందర్, భాస్కర్, మల్లేశ్, రాజు ఉన్నారు.

నీటినాణ్యతపై ముగిసిన శిక్షణ శిబిరం

ఆమనగల్లు, అక్టోబర్07, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల గేటు సమీపంలో గల రైతు వేదికలో పంచాయతీ త్రాగునీటి సరఫరా సిబ్బందికి నిర్వహించిన నీటి నాణ్యత అవగాహన శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. సరఫరాలో అవలంభించవలసిన పద్ధ తులు, మెలుకువలపై వారికి వాటర్ గ్రిడ్ అధికారులు అవగాహన కల్పి ంచారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలోని పంచాయతీల నీటి సరఫరా సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు. పైప్‌లైన్‌లు మరమ్మతులకు గురైతే తీసుకోవలసిన పద్ధతులను వివరించారు. నీటి కాలుష్యం కాకుండా చర్యలను వారు శిక్షణలో వివరించారు. ముగింపు సంధర్భంగా శిక్షణకు హాజరైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఈ ఈలు రామకృష్ణ, ఎంపీడీఓ కుసుమ మాధురి, సందీప్‌కుమార్, వాగ్దేవి, శరత్, శ్రావ్య, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి షి టిం ఆధ్వర్యంలో అన్నదానం

పరిగి అక్టోబరు7,ప్రభాతవార్త : పరిగి బస్‌స్టాండ్ ఆవరణలో షీ టిం ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,పరిగి డిఎస్పీ కరుణాసాగర్ రెడ్డి ఆదేశాల మేరకు షీ టిం పరిగి సబ్ డివిజన్ ఇంచార్జీ నర్సిములు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భ ంగా మహిళల భద్రత, రక్షణ,ఓటిపి మోసాలు,సైబర్ నేరాల గురించి వివరించి,అత్యవసర సమయంలో డయల్ 100,1 930 నెంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, విద్యార్థులు సెల్‌ఫోన్‌ల వాడకం తగ్గించి ,చెడు వ్యసనాల భారిన పడకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలను,ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు.డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటయ్య, కంట్రోలర్ ఎల్లయ్య,షీ టిం సభ్యులు మనీషా, శోభా రాణి, ప్రయాణీకులు,పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

చౌడాపూర్ అక్టోబరు7,ప్రభాతవార్త : చౌడాపూర్ మండల కేంద్రంలో సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పర్యటించి, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంట ామని,ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేయాలని ,కార్యకర్తలకు భరోసా కల్పిస్తానని మహేష్ రెడ్డి తెలిపారు.మండల పరిధిలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించి,పూజలు చేశారు. అనంతరం చౌడపూర్ గ్రామ సీనియర్ కార్యకర్త చెవ్వ రమేష్,తల్లి మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు.మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి రాందాస్ నాయక్,నాయకులు పీరంపల్లి రాజు,మఠం రాజశేఖర్,శివ అశోక్, దాసు,శీను,ప్రభు, ఆంజనేయులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జంతు జన నియంత్రణ పకడ్బందీగా నిర్వహించాలి

పరిగి అక్టోబరు7,ప్రభాతవార్త : పరిగి పురపాలక కార్యాలయాన్ని సిడిఎంఎ గౌతమ్ ఐఎస్,జిలా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆకస్మికతనిఖీ చేశారు. మున్సిపాలిటీలోని జంతు జన నియంత్రణ కేంద్రాన్ని సందర్శించి, వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.పరిగి మున్సిపాలిటీలోని పారిశుధ్యం సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని, దంపింగ్ యార్డు, జిపిఎసన ఆటో ట్యారింగ్,భువన అప్డేట్ అంశాల గురించి అధికారులకు పలు సూచలన ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు డిఈఈ రాకేష్,మేనేజర్ నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,సంపత్ కుమార్,దశరథం,భీమన్న,మోప్మా సిబ్బంది,పాల్గొన్నారు

నగరంలో జరిగిన గౌరిబ్రడల్ ఎక్జిబిషన్‌లో మహిళలు

రోడ్డు విస్తరణ పనులు న్యాయంగా చేయాలి

కీసర,అక్టోబరు7,ప్రభాతవార్తఃరోడ్డు విస్తరణ పనులు న్యాయంగా చేయాలని నాగారం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఆదం షఫీక్ అన్నారు.సోమవారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్లాట్ల యజమానులు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రాంపల్లి నుండి ఘటకేసర్ వైపు వెళ్లే ప్రధాన దారిలో రోడ్డు విస్తరణ పనులకు ఇటీవల మార్కింగ్ వేయడం జరిగింద న్నారు.కాగా ఈ మార్కింగ్‌లో తీవ్ర అవకతవకలు జరిగాయని అన్నారు. దక్షిణం వైపు ఉన్న ప్లాట్‌లలో అధిక భాగం మార్కింగ్ వేయడం,ఉత్తరం వైపు ఉన్న ప్లాట్‌లలో ఏ మాత్రము మార్పులు లేక పోవడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కింగ్‌ను న్యాయబద్ధంగా చేయాలని కోరారు.

గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలి

కీసర,అక్టోబరు7,ప్రభాతవార్తఃగొల్లకురుమలు ఆర్థికంగా ఎదగాలని మేడ్చల్ జిల్లా రూరల్ గొర్ల కాపరుల సెల్ కన్వీనర్ చీర సురేష్ అన్నారు.సోమవారం మండలంలోని గోదుమకుంట గ్రామంలో గొల్ల కురు మల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలు రాజకీయంగా కూడ ఎదగాలని కోరారు. గొల్ల కురుమల రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగళ్ల మహేష్,జిల్లా ఓబిసి అధ్య క్షులు మహేందర్ యాదవ్,మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఓబిసి మోర్చ గొర్ల కాపరుల సెల్ రాష్ట్రకో కన్వీనర్ గొంగళ్ల రాజా రమేష్, జిల్లా ఇంఛార్జి గుండ్ల ఆంజనేయులు,మండల బిజేపి ప్రధాన కార్యదర్శి కోల బాల రాజు,నాయకులు సామల సంతోష్‌రెడ్డి, పవన్‌గౌడ్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, సామల హరీష్‌రెడ్డి,చీర బాలేష్,సోమని ప్రసాద్,వంగేటి ముత్యంరెడ్డి,కర్రె శ్రీశైలం,బండి మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

భక్తులు జలప్రసాదాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కీసర,అక్టోబరు7,ప్రభాతవార్తఃకీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి విచ్చేసే భక్తులు జల ప్రసాదాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ కోరారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో దివిస్ లేబరిటరీ యాజమాన్యం 32 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రెండు జల ప్రసాద వితరణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పు శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకునే వేల మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారని వారికి దివిస్ యాజమాన్యం జలప్రసాదాన్ని పంపిణీ చేయడం భగవంతుడు కల్పించిన అదృష్టమన్నారు.ఆలయ ఈఓ మాట్లా డుతూ శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దాత దివిస్ సిఎండి దివి మురళీక్రిష్ణ సహకారం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండర్ మెంబర్లు తటాకం నారాయణ శర్మ,దివిస్ అధికారులు లైసెన్ అధికారి కిషోర్‌కుమార్, శ్రీనివాసులు, సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల మరమ్మత్తు పనులను పరిశీలించిన కౌన్సిలర్

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 7, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్‌లో సీసీ కెమెరాల మరమ్మత్తుపనులు పూర్తయి వాడుకలోకి వచ్చినట్లు మున్సిపల్ కౌన్సిలర్, టౌన్‌షిప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.హరిప్రసాద్ రావు తెలిపారు. టౌన్‌షిప్‌లోని ఆయా బ్లాకుల్లో సీసీ కెమెరాల పనితీరును సోమవారం పరిశీలన చేశారు. గత కొంత కాలంగా టౌన్‌షిప్‌లో సీసీ కెమెరాల పనితీరు అస్తవస్యంగా మారడంతో గత మూడు నెలల నుండి సీసీకెమెరాలు పనిచేసే విధంగా మరమ్మత్తు పనులు చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణను ఏ1 బ్లాక్ నుండి డీ 1 బ్లాక్‌కు తరలించినట్లు తెలిపారు. టౌన్‌షిప్‌లోని అన్ని బ్లాక్‌ల్లో సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని వాటిపై పర్యవేక్షణ సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారని కౌన్సిలర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్, సెప్టెంబర్ 7. ప్రభాతవార్త ః రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర సత్యనారాయణ (70) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి పొలం వద్దకు నడుచుకుంటూ వెళుతున్న అతనిని గ్రామ సమీపంలో రోడ్డుపై వాహనం డీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన అతనిని మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి చికిత్స అందిస్తుండగానె అతను మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ ఆస్పత్రిలో గల మార్చురీకి తరలించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 07) : పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లినట్లు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయక ులు జంగయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమ వారం కలెక్టరేట్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నట్లు పేర్కొన్నారు. గత మూడు నాలుగు నెలల నుండి పెండింగ్‌లో ఉన్నకార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 24 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్య, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.

రసమయి ఆధ్వర్యంలో 'సాలూరి సంగీత పురస్కారాలు

చిక్కడపల్లి, అక్టోబరు 7 ప్రభాతవార్త: రసమయి సంస్థ ఆధ్వర్యంలో రఘుపతివెంకయ్య అవార్డుగ్రహీత డాక్టర్ సాలూరి రాజేశ్వరరావు 102వ జయంతి మహోత్సవం సందర్భంగా 'సాలూరి సంగీత పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమాన్ని 11న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ కవి డాక్టర్ ఎంకె.రాము వివరించారు. సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి జముఖ్యఅతిథిగా మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి హాజరవుతారని, సభను విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ప్రారంభిస్తారని, కార్యక్రమంలో సంగీత దర్శకులు సాలూరి వాసూరావు తదితరులు పాల్గొంటారన్నారు. కొప్పుల ప్రవీణ్, చింతలపాటి మూర్తి, శ్రీలం రమణ, సౌమ్య వారణాసి, హిమబిందు తదితరులను సత్కరించబోతున్నట్లు, ఈ సందర్భంగా డాక్టర్ సాలూరి వాసూరావు స్వరపరిచిన 'ఆపాత మధురమైన ఆణిముత్యాల్లాంటి గీతాల గానం' కార్యక్రమం సాలూరి వారి పురస్కార స్వీకర్తలచే ఉంటుందన్నారు.

మారేడ్‌పల్లి న్యూ క్లబ్ కమిటీ ఏకపక్ష నిర్ణయాలు సరికాదు : మోడెం రమేష్

కంటోన్మెంట్,అక్టోబర్ 7 ప్రభాతవార్త: సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన ఫ్యామిలీ న్యూక్లబ్ మేనేజ్ మెంట్ కమిటీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని క్లబ్ సభ్యుడు మోడెం రమేష్ ఆరోపించారు. సోమ వారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017-18 నుంచి 2024 వరకు ఇన్ కమ్‌టాక్స్ విభాగానికి రూ.2 కోట్ల 30 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందని తెలిపారు.ఇన్‌కమ్‌టాక్స్ బకాయిలు సకా లంలో చెల్లించకపోవడంతో 2022 ఏప్రిల్ 29 నుంచి 2023 సెప్టెంబర్ 18 వరకు ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు ఐదు సార్లు నోటీసులు జారీ చేసింది. అందుకు క్లబ్ కమిటీ స్పం దించక నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో 2023 డిసెంబర్ 12న షోకాజ్ నోటీస్‌లు జారీ చేసింది. దీంతో స్పందించిన క్లబ్ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యుల సలహాలు, సూచనలు, జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండా 2.30 కోట్లలో 20 శాతం దాదాపు 41 లక్షల రూపాయలు ఇన్‌కమ్‌టాక్స్‌కు చెల్లించడం ఎసరైంది కాదన్నారు. అదే విధంగా అక్టోబర్ 2022 నుంచి క్లబ్‌లో క్రమశిక్షణ కమిటీ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. జనరల్ బాడీ మేనేజ్ మెంట్ కమిటీ 50 వేలకు మించి ఖర్చు చేయకూడదని నిబంధనలు ఉన్నాయని అందుకు విరుద్ధంగా వార్షిక జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయకుండా ఇన్‌కమ్‌టాక్స్ శాఖకు 41 లక్షల రూపా యలు చెల్లించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఏ అర్హత లేని వ్యక్తులకు మేనేజ్ మెంట్ కమిటీకి అనుకూలంగా ఉన్న 44 మంది వ్యక్తులకు గౌరవ సభ్యత్వం ఇవ్వడంతో పాట్ స్మార్ట్ కార్డులను జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

అద్భుతంగా సాగిన 'శక్తి రూపకం' నృత్య ప్రదర్శన

నృత్య ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 7 ప్రభాతవార్త: వరల్డ్ ఫోరం ఫర్ ఆర్ట్స్ అండ్ కల్చర్(డబ్ల్యుఎఫ్ఏసీ) వేదికపై పండిట్ రవిశంకర్ ఆశ్రమంలో సోమవారం నగరానికి చెందిన అర్పణ డ్యాన్స్ ఫెస్టివల్-2024లో 'శక్తిరూపకం'ను గురువు మద్దాళి సౌందర్య కౌశిక్ శిష్యబృందం అద

జెబిఎస్ నుంచి ప్రత్యేక బస్సులు : డిఎం సుధాకర్ రావ్

కంటోన్మెంట్,అక్టోబర్ 7 ప్రభాతవార్త: దసరా,బతుకమ్మ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్ జెబిఎస్ నుంచి 450 అదనంగా ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్ డి.సుధాకర్ రావ్ తెలిపారు. సికిం ద్రాబాద్ ఆర్.ఎం.ఖుర్షోఖాన్, డిప్యూటీ ఆర్.ఎం. బీమ్‌రెడ్డిల ఆదేశాల మేరకు వివిధ జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ముషీరాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త: కాచిగూడలోని చప్పల్ బజార్‌లో ఏర్పాటు చేసిన దేవీ మండపాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దర్శించుకున్నారు. సోమవారం స్థానిక కార్పొరేటర్ కన్నా ఉమా రమేష్ యదవ్, డివిజన్ అధ్యక్షులు భీష్మతో కలసి ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్

రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌ను సత్కరిస్తున్న యంగ్‌మెన్ అసోసియేషన్ నాయకులు

ముషీరాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమాలలో పాల్గొన్నారు. సోమవారం కాచిగూడలో యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారిని ఆయన మాజీ జీహెచ్ ఎంసీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబుతో కలసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సాయిబాబా, బండ సూరి, కిషోర్‌యాదవ్, రాకేష్‌యాదవ్, శ్రీకాంత్, బండ అనురాగ్, క్లింటన్ పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే సిపిఓగా జి.ఆర్.ఎస్.రావ్

దక్షిణ మధ్య రైల్వే ఛీఫ్ పర్సనల్ ఆఫీసర్ జి.ఆర్.ఎస్.రావ్‌కు అభినందనలు తెలుపుతున్న డిప్యూటీ సీపిఓ బాలమురళీధర్

కంటోన్మెంట్,అక్టోబర్ 7 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఛీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా జి.ఆర్.ఎస్.రావ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వే పర్సనల్ సర్వీస్ 2023 బ్యాచ్‌కు చెందిన జి.ఆర్.ఎస్.రావ్‌కు డిప్యూటీ సీపిఓ ఎం.బాలమురళీధర్ పుష్పగుచ్ఛం అందజేసిన అభినందనలు తెలియజేశారు.

రెజ్లింగ్ మానసిక దృఢత్వానికి తోడ్పాటు : జంపన

కంటోన్మెంట్,అక్టోబర్ 7 ప్రభాతవార్త: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దంగల్‌లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్‌అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ శారీరక, మానసిక, దృఢత్వానికి రెజ్లింగ్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు యాదగిరి, సత్య నారాయణ, కుమార్, మధులు పాల్గొన్నారు.

దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన దాసారం బస్తీవాసులు

అడ్డగుట్ట,అక్టోబర్ 7 ప్రభాతవార్త: దసరా వేడుకలను పురస్కరించుకొని ఈనెల 12న రావణ దహనం ప్రశాంతంగా జరుపుకోవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దాసారం బస్తీ పెద్దలు తలసానిని మర్యాదపూర్వకంగా కలిసిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసారం బస్తీలో ప్రతి ఏటా దసరా పండుగ రోజున రావణ దహనం బారీ ఎత్తున నిర్వహిస్తారని, ఈ సంవత్సరం కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, బస్తీ అధ్యక్షుడు యాదగిరి, నాయకులు కుమార్, వీరేశ్, నవీన్, హరిప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలి : ఎమ్మెల్యే గాంధీ

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వివేకానందనగర్ కాలనీ, అక్టోబర్ 7, ప్రభాతవార్త
కాలనీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని రాంకి పెరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రాంకీ పెరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచేసచ విధంగా కృషి చేస్తామని తెలిఎపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ఇబ్రహీం, ఉమామహేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, రాజేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దేవీశరన్నవరాత్రోత్సవాలు ఎంతో పవిత్రమైనవి

- టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా

చిక్కడపల్లి, అక్టోబరు 7 ప్రభాతవార్త:
శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు ఎంతో పవిత్రమైనవని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. దేవిశరన్నవరాత్రోత్సవాల సందర్భంగా చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారు సోమవారం కాత్యాయని అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్మబంధు, కల్యానం దపేఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయినాథశర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు పి.సాయిబాబా దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నగర తెలుగుదేశం ప్రార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, కందూరి కృష్ణ, వందన రాజగోపాల్, వికాస్‌చంద్‌జైన్, వల

పూజలు నిర్వహిస్తున్న టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా, బాలరాజ్‌గౌడ్

భ్ జైన్, సజ్జన్‌జైన్, పి.హరీష్‌గుప్త, ఉదయ్‌కుమార్ గుప్త, అనీల్‌కుమార్, శరత్‌గుప్త, డి.చంద్రమోహన్‌గౌడ్, పి.శివ కృష్ణ గౌడ్, టి.నగేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపాన్ని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మంగళవారం అమ్మవారు కాళికాదేవి అలంకారంతో దర్శనమిస్తారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

వివేకానందనగర్ కాలనీ, అక్టోబర్ 7, ప్రభాతవార్త
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్ నగర్‌లో రూ.2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజెఆర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ సుందరీకరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ప్రహారిగోడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు కూడా మొదలు పెడతామని పిజెఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలో నెరవేరుతుందని అన్నారు. అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తామని ఫంక్షన్ హాల్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు రాజు, రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్‌రెడ్డి, సిహెచ్.భాస్కర్, యాదగిరి, ముజీబ్, పోశెట్టిగౌడ్, మహేష్, బాబునాయక్, రాజేందర్, అహ్మద్, అస్లాం, కృష్ణయాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్‌రెడ్డి

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, అక్టోబర్ 7, ప్రభాతవార్త
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గాంధీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో సోమవారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దుర్గా పూజా మహోత్సవాలు..

పంజగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:
సోదరభావం, స్నేహభావం, సహకారం పెంపొందించే లక్ష్యంతో బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8 వ తేదీనుంచి 13 వ తేదీ వరకు శ్రీశ్రీ దుర్గా పూజా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంజిత్‌పాల్, సంజయ్, డాక్టర్ త్రిషా ముఖర్జీలు తెలిపారు. 51వ అసోసియేషన్ వేడుకలు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్డునంబర్ 1లో నిర్వహించనున్నారు. జంటనగరాలలోని బెంగాలీలు ఇతర వర్గాల మధ్య స్నేహభావాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. ప్రాంతాలు, భాషలతో సంబంధంలేకుండా అందరూ ఈ ఉత్సవానికి హాజరవుతారని తెలిపారు. ముందుగానే 8 వతేదీన సార్వజనిన్ దుర్గోత్సవంతో ప్రారంభమవుతుందని వారు తెలిపారు. మహాదశమి అక్టోబర్ 13తో ముగుస్తుందన్నారు. హైదరాబాద్‌లో నివశించే బెంగాలీలు ఈ ఉత్సవానికి పెద్దఎత్తున తరలిరానున్నారని, పవిత్ర థాక్, శంఖధ్వని, సప్తమి అక్టోబర్ 10, అష్టమి అక్టోబర్ 11, నవమి అక్టోబర్ 12రోజుల్లో భోగం పంపిణీ ఉంటుందన్నారు. హిందూ ధర్మంలో మహావిద్య, మహిళా శక్తి, పురాతన తాంత్రిక సాంప్రదాయాలలో దగ్గరగా అనుసంధానమై ఉన్నాయన్నారు. అక్టోబర్ 13న మేయర్ బరన్ ఓ సింధూరా ఖేలా ఉంటుందన్నారు. ఉదయం సాంప్రదాయ ఆచారాల తర్వాత సాయంత్రం 4 గంటలకు విశార్జన్ ఉంటుందని తెలిపారు.

పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం వరం..

కొంపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త
పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ పథకం ఓ వరమని చైర్‌పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ అన్నారు. సోమవారం కొంపల్లి పురపాలక సంఘ పరిధిలోని దుండిగల్, గండిమైసమ్మ మండల కార్యాలయం నందు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు హిమగిరి కాలనీలో అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న యువకుల దృశ్యం.



బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే వివేకానందతో ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్

9న బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బతుకమ్మ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శేషుకుమారి

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త
దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతి సంవత్సరం జరుపుకునే బతుకమ్మ సంబరాలను ఈ నెల 9వ తేదీన సాయంత్రం 6గంటలకు బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ వద్ద సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరుపబడునని అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి శేషుకుమారి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. న్యాయ నిర్ణేతలు విజేతలను ఎంపిక చేసిన మొదటి మూడు బహుమతులను పట్టు చీరలు, బతుకమ్మలను తెచ్చిన ప్రతి ఒక్కరికీ బహుమతులు,ప్రసాదములు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ తెలంగాణ కార్యదర్శి పరాజ్ అహ్మద్

ధర్నాచౌక్, అక్టోర్ 7, ప్రభాతవార్త: ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ తెలంగాణ కార్యదర్శి పరాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. సోమవారం స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో 2012 నుండి బ్యాక్‌లాగ్ గా మిగిలిపోయిన ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి పరాజ్ మాట్లాడుతూ ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను ఎస్సీ ఎస్టీ అభ్యర్థులతో భర్తీ చేయటం వల్ల ఉర్దూ విద్యార్థులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను ఉర్దూ ట్రైన్డ్ అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ట్రైన్డ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

పల్లె చెరువు ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్

పల్లె చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,అక్టోబరు 7 ప్రభాతవార్త : దసరా ఉత్సవాలు సందర్భంగా సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పలు దేవాలయాల కమిటీల సభ్యలతో కలిసి పల్లె చెరువు వద్ద బతుకమ్మల నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మల నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆయన మాట్లాడుతూ మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేయనున్న బతుకమ్మ కొలను, తాత్కాలిక వీధి దీపాలతో పాటు మౌళిక వసతులు కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బలరామ కృష్ణ భక్త భజన మండలి దేవాలయాల కమిటి ప్రతినిధులు, అధ్యక్షులు అక్కేం కృష్ణ, కషమోని అనిల్ ముదిరాజ్, రావుల భాస్కర్, రవీందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, దేవుపల్లి దాస్, సురేష్ ముదిరాజ్, చిన్న జంగయ్య, శ్యామ్ యాదవ్, రాజు, ఈఈ నాగేందర్ గౌడ్, ఎఇ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

చండీ యజ్ఞంలో ఎసిపి శ్రీనివాస్ రావు

శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీ జగదాంబ దేవాలయంలో జరిగిన చండీ యజ్ఞంలో పాల్గొన్న ఏసిపి శ్రీనివాస్ రావు

చార్మినార్,అక్టోబరు 7 ప్రభాతవార్త : శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు సందర్భంగా సోమవారం పాతబస్తీ సుల్తాన్ షాహిలోని శ్రీ జగదాంబ మందిరంలో జరిగిన చండీ యజ్ఞంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ ఏసిపి ఎస్.శ్రీనివాస్ రావుతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అమ్మ వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి పూజల్లో కొంతం దీపిక

వెస్ట్ మారేడ్‌పల్లిలో పూజలు చేస్తున్న కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట,అక్టోబర్ 7 ప్రభాతవార్త: దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వెస్ట్ మారేడ్‌పల్లి డబుల్‌బెడ్‌రూమ్, లలితా నగర్ ప్రాంతాల్లో ప్రతిష్టించిన అమ్మవారి మండపంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలకు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌గోపాల్, భాస్కర్ గౌడ్, కొంతం నరేశ్ పాల్గొన్నారు.

నవంబర్ 2నుంచి అయోధ్యలో విశ్వశాంతి మహాయాగం

-మాజీ టిటిడి ఈవో ఎల్వీ సుబ్రమణ్యం

హైదరాబాద్, అక్టోబరు 7,ప్రభాతవార్త:
విశ్వమంతటా శాంతి నెలకొనాలని కాంక్షిస్తూ పవిత్ర అయోధ్యనగరంలో నవంబర్ 2నుంచి డిసెంబర్ 28వరకు శ్రీమహా నారాణ దివ్వరుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వ శాంతి మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు మాజీ టిటిడి ఈవో ఎల్వీసుబ్రహ్మణ్యం తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాయాగానికి సంబంధించిన బ్రోచర్‌ను సత్యమూర్తి, వెంకటేశ్వరాజు, మూర్తిలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రట్రస్ట్, శ్రీకంచి కామాక్షి పీఠం, చిన్మయి సేవా ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో 57రోజులపాటు యాగాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 900మంది వేదపండితులు మంత్రోచ్ఛారణల నడుమ యాగం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. భక్తిశద్దలతో కొనసాగనున్న మహాయాగం సందర్భంగా ప్రతి నిత్యం పదివేలమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. 14నిత్య హోమాలు, 2యాగాలు ప్రత్యేకంగా కొనసాగుతాయని పేర్కొన్నారు.

యాగం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సుబ్రహ్మణ్యం, సత్యమూర్తి, వెంకటేశ్వరాజు, మూర్తి తదితరులు

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్, అక్టోబర్ 7 ప్రభాతవార్తః
సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని దూరం చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని గొల్లకొమురయ్య కాలనీలోని ప్రధాన రోడ్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ రోడ్డు ఎప్పుడు మురికి నీటితో నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని తెలిపారు. ఇక్కడి సమస్య పరిష్కారం కోసం డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ వేసిన అనంతరం వైట్‌టాప్ రోడ్డు నిర్మించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుదర్శన్, జలమండలి అధికారి వినోద్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోల్‌బాల్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు...
దేవి నవరాత్రులలో భాగంగా పద్మారావునగర్‌లోని పోల్ బాల్ హనుమాన్ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో నేతలు వెంకటేషన్‌రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

బంగారు మైసమ్మ ఆలయంలో....
సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయంలో లలితాదేవి అవతారంలో ఉన్న అమ్మవారిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. అనంతర ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆనకు శాలువాకప్పి సత్కరించారు.

కిస్మత్‌పూర్‌లో దుర్గామాతకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్

నార్సింగి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :
బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగు రంగుల విద్యుత్ దీపాలు, రకరకాల పూలతో అందంగా అలంకరించిన అమ్మవారికి భక్తజనం ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కరుణా కటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ నిత్య నూతనమైనది, అన్ని ధర్మాలకు అమ్మ మన సనాతన ధర్మం అని పేర్కొన్నారు. సనాతన ధర్మంను ఆచరిస్తే సర్వ విపత్తుల నుంచి సులువుగా బయట పడవచ్చన్నారు. ఋషులు, మహర్షులు వందల ఏళ్లపాటు తపస్సులు చేసి అందించిన అత్యంత శ్రేష్టమైన, సులభమైన ధర్మం మన సనాతన ధర్మం అని వివరించారు. దేవతలు నడయాడిన భూమి, వేదాలకు పుట్టినిల్లు మన భరతభూమి అని కొనియాడారు. ఇంత పవిత్రమైన దేశంలో జన్మించడం మన పూర్వజన్మ సుకృతమే అన్నారు. 84.లక్షల జీవరాశుల్లో మనిషి జీవితమే అత్యంత ఉన్నతమైందని, ఈ జన్మలో ధర్మబద్ధంగా జీవిస్తూ, సన్మార్గంలో పయనిస్తూ, సనాతన ధర్మంను ఆచరిస్తే మరుజన్మ లేకుండా దైవాన్ని చేరుకుంటామని ప్రకాశ్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్, నాయకులు సురేష్‌గౌడ్, అంతారం నరేష్, సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రోత్సవాల్లో శ్రీ లలితాదేవిగా అమ్మవారు

శ్రీ లలితాదేవి అలరంకారం, లక్ష్మపుష్పార్చనతో దర్శనమిస్తున్న అమ్మవారు

నాంపల్లి, అక్టోబరు 7 ప్రభాతవార్త : తొమ్మిదిరోజులపాటు నేత్రపర్వంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏడవవరోజు సోమవారం శ్రీపార్వతీదేవి అమ్మవారు శ్రీ లలితాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చార

ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ

అవంతి డిగ్రి,పిజి కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్న అధ్యాపకులు విద్యార్థులు

మలక్‌పేట అక్టోబరు7,ప్రభాతవార్త : ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అని అవంతి డిగ్రి పిజి కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు పేర్కొన్నారు.దిల్‌షుక్ నగర్‌లోని అవంతి డిగ్రీ,పిజి కళాశాలలో విద్యార్థులు బతుకమ్మ,ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో,రంగురంగుల పూలతో బతుకమ్మలను సుందరంగా తయారుచేసి,ఉత్సాహంగా ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతి,సంప్రదాయాలకు,జీవన విధానానికి ప్రతీక బతుకమ్మ ఉత్సవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు డాక్టర్, రేణుక,నవీన్‌చంద్ర,కళాశాల నిర్వహణ అధికారి మోహన్, అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయి

ఐడియల్ డిగ్రీ మహిళా కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న విద్యార్థులు

మలక్‌పేట అక్టోబరు7,ప్రభాతవార్త : బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయని ఐడియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాల ప్రిన్సిపల్ వెదిరే వీణారెడ్డి పేర్కొన్నారు.దిల్‌షుక్ నగర్‌లోని ఐడియల్ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరిగాయి.కళాశాల విద్యార్థులు సాంప్రదాయక దస్తులు ధరించి,వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను ప్రత్యేకంగా రూపొందించి చుట్టూ తిరుగుతూ ఆటలు,పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఉత్సవాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రకృతిని మహిళలు ఆరాధించి,పూజించే అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కాళాశాల కార్య నిర్వహణధికారి రాజశేఖర్,అధ్యాపకులు కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారు కూడలి వద్ద పూలు,పండ్ల వ్యాపారాలు వద్దు

వనస్థలిపురం అక్టోబరు7,ప్రభాతవార్త : వనస్థలిపురం రైతుబజారు వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్న పూలు,పండ్ల వ్యాపారుల దుకాణాలను తొలగించడంలో ట్రాఫిక్ సమస్యలు దాదాపుగా తగ్గాయని కానీ మళ్లీ వారు అక్కడే షాపులు ఏర్పాటు చేసుకునేందుకు కొందురు ప్రయత్నిస్తుండడం తగదని వనస్థలిపురం తూర్పు కాలనీల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు.వనస్థలిపురం హుడా సాయినగర్ కాలనీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ... రైతుబజారు వద్ద ట్రాఫిక్ సమస్యలతో ప్రమాదాలు చోటుచేసుకుని ఇప్పటికే పలువురు ప్రాణా లు కోల్పోయారని అన్నారు.చిరువ్యాపారులకు మేము వ్యతిరేకం కాదని, వారికి వేరేచోట ప్రత్నామ్నాయ ఏర్పాట్లు చూడాలని వారు కోరారు .రైతుబ జారు వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించే వారిని రాజకీయ నాయకులు ఎంపి,ఎమ్మెల్యేలు ,ప్రోత్సహించడం తగదని వారు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దీపావళి,శ్రావణ్ కుమార్,ప్రధాన కార్య దర్శి గుత్తా లక్ష్మణ్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్,రమణా రెడినడ,తిరుమల్ రెడ్డి,దివాకర్,కెఎల్ఎస్ రావు,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి ,ఆలయ చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి

వనస్థలిపురం అక్టోబరు7,ప్రభాతవార్త : బిఎన్ రెడ్డినగర్ డివిజన్‌లోని ఎన్.జి వోస్ కాలనీలో గల శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి,ఆలయ కమిటీ ఫౌండర్ చైర్మన్ వనిపల్లి శ్రీనివాస రెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,అమ్మ వారి దివ్య ఆశీస్సులు పొందారు.ఈకార్యక్రమంలో చక్రధర్ రెడ్డి,శరత్ కుమార్,సుధీర్,కామేష్,తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ, జంగం శ్వేత

సైదాబాద్. అక్టోబరు 7 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి బతుకమ్మ ఆడారు.

ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్

సైదాబాద్. అక్టోబరు 7 ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఎల్‌బినగర్, మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని పలు అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : చింతల

ఎల్.బి.నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేం దర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ సౌంత్ అండ్‌పార్క్ కమ్యూనిటీహాల్‌లో రవికుమార్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించే మం దులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కాలనీ వాసుల కోసం ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రమేష్, ఎంపీఎస్ మూర్తి, రాజేష్ రావు, రామకృష్ణ, హెల్త్‌క్యాంప్ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ గఫూర్, స్నేహ, వెంకట్, రేణుకా పాల్గొన్నారు.

సిద్దార్థ మహిళా డిగ్రి ,పిజి కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న విద్యార్థులు

మలక్‌పేట్ అక్టోబరు7,ప్రభాతవార్త : దిల్‌షుక్ నగర్‌లోని సిద్దార్థ మహిళ డిగ్రి,పిజి కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.కళాశాల విద్యార్థులు సాంప్రదాయక దుస్తులు ధరించి వివిధ రకాల రంగురంగుల పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను సుందరంగా పేర్చి పూజలు నిర్వహించి,ఉత్సాహంగా ఆటలు పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధని ,త్రివేణి కాంచనలు మాట్లాడుతూ...ప్రకృతితో ప్రత్యేక్ష సంబంధం కలిగిన గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని పేరొన్నారు.ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు పండుగలు వాటి గొప్పతనం,విశిష్టత ,ప్రాధాన్యతల గురించి తెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్.నాగయ్య,రామ్ రెడ్డి,మోహన్ రావు,ఈశ్వర రావు,మురళీధర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ : రాజేశ్వర్ రెడ్డి

బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థులు ,చిత్రంలో చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ చిన్నారెడ్డి,తదితరులు

మలక్‌పేట అక్టోబరు7,ప్రభాతవార్త :

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని ప్రగతి డిగ్రి కళాశాల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి,ప్రిన్సిపల్ చిన్నారెడ్డిలు పేర్కొన్నారు.దిల్‌షుక్‌నగర్‌లోని కళాశాలలో విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను పెద్ద ఎత్తున్న నిర్వహించారు.విద్యార్థులు రంగురంగుల పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలను అందంగా రూపొందించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఉత్సాహంగా బతుకమ్మ ఉత్సవాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు.రాష్ట్రంలోనే కాకుండా దేశ,విదేశాలలో కూడా బతుకమ్మ పండుగలను నిర్వహించడం మనకేంతో గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుకన్య, జయచంద్ర, సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

నాలా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : కార్పొరేటర్

నాలా నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్. అక్టోబరు 7 ప్రభాతవార్త: ఆర్టీసి కాలనీ కమాన్ వద్ద చేపడుతున్న నాలా నిర్మాణ పనులను ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సిఆర్ఎంపి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, రాజశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడిగా గోపాల్ ముదిరాజ్

గోపాల్ ముదిరాజ్‌ను సన్మానిస్తున్న చైర్మన్ కరుణాకర్‌రెడ్డి తదితరులు

సైదాబాద్. అక్టోబరు 7 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడిగా చంపాపేట డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చేపట్టే అన్ని కార్యక్రమాలు జిల్లాలో విజయవంతం చేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.

పండగ సాయన్న విగ్రహ ఏర్పాటకు శంకుస్థాపన

పండగ సాయన్న విగ్రహానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: భూస్వాములు, పెత్తందార్ల దోపిడీ, నిజాం నిరంకుశ పాలనలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన పండగ సాయన్న విగ్రహాన్ని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఏర్పాటు చేయడానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ముదిరాజ్ ముఖ్య నాయకులు స్థానిక డివిజన్, కార్పొరేషన్ నాయకులతో కలిసి పండగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో దీప్‌లాల్ చౌహాన్, పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఎనుగుల అనిల్ యాదవ్, సిద్దాల పెద్ద బీరప్ప, సిద్దాల లార్డ్స్ బీరప్ప, బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, పోలవరం శివశంకర్ ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతుల పూజలు

ఉప్పల్ పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతులు

ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్‌లోని పోచమ్మ ఆలయంలో సోమవారం స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రతి రోజు పూజలు చేయడం అభినందనీయమన్నారు. అమ్మవారి దయతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయాల వద్ద తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఈగ అంజయ్య, లింగంపల్లి రామకృష్ణ, గడ్డం యాదగిరి, ఆగంరెడ్డి, సోము జంగయ్య, భాస్కర్, ఎర్ర నరసింహా, రాఘవేందర్, హనుమంతు, అలుగుల అనిల్, అల్వాల భాస్కర్, జనగామ రామకృష్ణ, మంద సుమన్‌రెడ్డి, మణి తదితరులు పాల్గొన్నారు.

మహాకాళి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

శ్రీ మహాకాళి ఆలయంలో శ్రీ లలిత త్రిపుర సుందరీదేవిగా కొలువుదీరిన అమ్మవారు దృశ్యం.

ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్‌లోని శ్రీ మహాకాళి ఆలయంలో దసరా నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో శతఘటాభిషేకము, రజత కవచధారణ, కలశ స్థాపన, చతుషష్యుపచార పూజ, శ్రీ దుర్గాహోమం నిర్వహించారు. ఆలయ కమిటి నేతలు సుర్వీ భీష్మగౌడ్, జయమ్మ దంపతులు, ధీకొండ శ్రీనివాస్, సుగుణ, తడిసిన సురేందర్‌రెడ్డి దంపతులు పూజలలో పాల్గొన్నారు. సోమవారం అమ్మవారిని శ్రీ లలితా త్రిపుర సందరీదేవిగా అలంకరించారు. అదే విధంగా 8వ తేదిన శ్రీ మహాలక్ష్మి దేవిగా, 9న శ్రీ మహాసరస్వతిదేవిగా, 10న శ్రీ మహా దుర్గాదేవిగా, 11వ తేది శ్రీ మహిశాసుర మర్ధినిగా, 12న శ్రీ రాజరాజేశ్వరిదేవిగా అలంకరించి పూజలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు సుర్వి భీష్మగౌడ్, దీకొండ శ్రీనివాస్, రేవు కృష్ణయ్య, సర్వ బాబుయాదవ్, సర్వ సత్తయ్యయాదవ్, టి.సురేందర్‌రెడ్డి, సముద్రాల నాగేందర్, డి.బాలరాజు, పి.దాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ, దసరా నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అభినయ దర్పణం ఆర్ట్స్ అకాడమీ నాట్య గురువు కళారత్న ఓలేటి రంగమణి శిష్య బృందంచే కూచిపూడి నాట్య ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. వినాయక స్తుతి, మహాగణపతి, సంధ్య తాండవం, అంబ నీరాజనం, కృష్ణం కలయసఖి, భువనేశ్వరి, తరంగం, అన్నమాచార్య కీర్తనలు, సింహనందిని, తదితర అంశాలను హారిక, సిరి వెన్నెల, సమృద్ధి, సావి, జాన్వి, లౌక్య, భవిష్య, నిత్య, రిషిత, ఆరోహి,సహస్ర, చక్రికా, హరిత, శ్రీనిధి, అనీక్ష, పూజిత తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కళా బ్రహ్మ శిరోమణి, డా.వంశీ రామరాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

తుల్జా భవానీ అమ్మవారిని పూజించడం అదృష్టంగా భావిస్తున్నా : కార్తీక్‌రెడ్డి

జల్‌పల్లి తుల్జా భవానీ అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన కార్తీక్‌రెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీలోనున్న తుల్జా భవానీ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని బిఆర్ఎస్ పార్టీ జాతీయ మీడియా కన్వీనర్, పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి అన్నారు. శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా తుల్జా భవానీ మందిరంలో ప్రతిష్టించిన దుర్గామాతకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నిరా వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజల అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాంజాల జనార్ధన్, వాసుబాబు, యాంజాల అర్జున్, పల్లపు శంకర్, కర్నాటి పద్మ, నాగేశ్ ముదిరాజ్, నర్సింగ్‌రావు, మారుతి, వెంక టేశ్, రాము యాదవ్, రఘు యాదవ్, గుమ్మడి కుమార్, అరుణ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, అక్కెం శ్రీనాథ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం:ఎమ్మెల్సీ

ఎల్.బి.నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహా నిధి నిరుపేదలకు వరమని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా పేర్కొన్నారు నందనవనం కాలనీకి చెందిన లెగిసెట్టి రాఘవేంద్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరి అయిన రూ.33 వేల చెక్కును ఆయనకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది మంది నిరుపేద కుటుంబాలకు ఆరో గ్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు అండగా నిలుస్తుందన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

రూ.52లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చిలుకానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లోని పలు కాలనీలలో రూ.52లక్షల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ కమ్యూనిటిహాల్, కుమ్మరి కుంటలో సిసి రోడ్లు, బ్రహ్మంగారి ఆలయం, నార్త్ కల్యాణపురిలో ఒపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్‌లో దశలవారిగా అభివృద్ధి పనులు చేస్తున్నామని, ఇంకా అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని, అన్ని పనులు దశలవారిగా పూర్తి చేస్తామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కార్పొరేటర్ బన్నాల గీత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు, కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో మండపాల వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని అమ్మవారి మండపాల వద్ద స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ బ్యాంక్‌కాలనీలోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం ఉప్పల్ ఎన్‌జిఆర్ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలలో వారు పాల్గొన్నారు. అనంతరం ఉప్పల్ వెలుగుగుట్ట ఆలయంలో జరిగిన హోమం, అమ్మవారి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నేత కాలేరు జైనవీన్,ఆలయ కార్యనిర్వహణ అధికారి రమాదేవి, గొరిగె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలు ఆనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై అధికారుల చర్చలు

ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త : ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఉప్పల్ చౌరస్తాలో ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌లను చౌరస్తాకు దూరంగా మార్చాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్, డిసి అంజనేయులు, మున్సిపల్ ఇంజనీర్ వి.హరిలాల్, ట్రాఫిక్ రెగ్యులరేటరీ అధారిటి జీవన్‌బాబు, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాసరావు, సిఐ లక్ష్మిమాధవి, సూర్య నాయక్, టౌన్‌ప్లానింగ్ ఎసిపి విజయశ్రీ, టిపిఎస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఉప్పల్ మండే మార్కెట్ వద్ద ఉన్న బస్టాండ్‌ను మరో చోటికి మార్పు చేయాలని నిర్ణయించారు. చిలుకానగర్‌కు వెళ్లే రహదారిలో నిత్యం ఆర్టీసీ బస్సుల కారణగా ఇబ్బందులు వస్తుండడంతో అధికారులు మరో చోటికి దీనిని మార్పు చేయాలని నిర్ణయించారు. ఆర్‌టిసి బస్టాండ్‌లను చౌరస్తాలకు దూరంగా తరలించాలని సూచించారు. రామంతాపూర్ రహదారిలోని మినీ పార్కు వద్ద రోడ్డు అభివృద్ధి చేయాలని, పిస్టా హౌజ్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి కార్లు, బైక్‌లు మాత్రమే అనుమతించాలని నిర్ణయించారు. ఉప్పల్ చౌరస్తాలో రోడ్డు దాటే వారికి జిబ్రా క్రాసింగ్ లైన్లు వేయాలని, ప్రతి ఒక్కరు స్కైవాక్ మీదుగా రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యపై చర్చిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాసరావు తదితరులు

కుక్కల బెడదతో కాలనీవాసులు ఇక్కట్లు

-చిన్నారులను వెంటాడి గాయపరుస్తున్న వైనం
-జిహెచ్ఎంసి హెచ్చరికలను ఖాతరు చేస్తూ ఆహారం అందజేత
-ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: కాలనీలలో కుక్కలు స్వైరవిహారం చేస్తూ చిన్నారులను వెంటాడి గాయపరుస్తున్నాయి. గతంలో ఇటువంటి సంఘటనలు ఎన్ని జరిగినా అధికారులు మాత్రం నమ్మకం నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. కొత్తపేట డివిజన్ స్నేహపురికాలనీ రోడ్‌నెంబర్ 17లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని కొందరు కుక్కలకు ఆహారాన్ని వేయడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి గుంపులు గుంపులుగా కుక్కలు కాలనీలో తిష్ట వేస్తున్నాయి. కాలనీలో చిన్నారులు, మహిళలు, వాహనదారులను వెంబడించి గాయపరుస్తున్నాయి. కుక్కలకు ఆహార పదార్థాలను ప